అర్జీదారుల సమస్యలు పరిష్కరించండి

దర్శి డీఎస్పీ అశోక్ వర్ధన్‌రెడ్డి

విశాలాంధ్ర-ముండ్లమూరు : పలు సమస్యలపై పోలీస్ స్టేషన్కు వచ్చే అర్జీదారులతో మర్యాదగా వ్యవహరించాలని దర్శి డీఎస్పి అశోక్ వర్ధన్‌రెడ్డి అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ను శనివారం ఆయన సందర్శించారు. ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్కు అర్జీదారులు పలు సమస్యలపై వచ్చినప్పుడు తగిన సూచనలు చేసి మర్యాదగా వ్యవహరించాలని తెలియజేశారు. పోలీస్ స్టేషన్లో ఎస్సై లేని సమయంలో మిగతా పోలీసులు సమస్యను పరిష్కరించి పంపించాలన్నారు. దర్శి సీఐ జె రామకోటయ్య, ఎస్సై యు వి కృష్ణయ్య, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, మరియా బాబు, పున్నారావు, దాసరి ఏసుబాబు, ప్రేమ నిధి, సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో జరిగిన రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు ఏలూరి, గొట్టిపాటి, డీబీవీ స్వామి, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే ముత్తుముల, చీరాల ఇంచార్జ్ ఎం ఎం.కొండయ్య.

– విశాలాంధ్ర, ఒంగోలు

రైల్వే స్టేషన్‌కు వీల్ చైర్ బహూకరణ

విశాలాంధ్ర-మార్కాపురం : స్థానిక రైల్వే స్టేషన్‌లో వికలాంగులు, వృద్ధుల ప్రయాణికుల సౌకర్యార్థం ఎస్‌వి వైద్యశాల అధినేత డాక్టర్ ఎస్ ప్రభాకర్ పద్మజా దంపతులు శనివారం రైల్వే స్టేషన్‌కు వీల్‌చైర్‌ను బహుమతిగా అందజేయడం జరిగింది. డాక్టర్ ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ వీల్ చైర్ లేకపోవడంతో రైల్వే స్టేషన్‌లో వికలాంగులు, వృద్ధులు ట్రెన్ ఎక్కి, దిగే సమయాల్లో వారు పడుతున్న ఇబ్బందులను తాను స్వయంగా గమనించానని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ వీల్ చైర్ వల్ల కొంత వరకైనా ప్రయా ణికులకు ఉపయోగం ఉంటుందని ఆశిస్తున్నట్లు డాక్టర్ ప్రభాకర్ చెప్పారు.

సమాజంలో శాంతికోసమే మానవతా ఉద్యమం

విశాలాంధ్ర-మార్కాపురం : సమాజంలో శాంతి కోసమే మానవతా సంస్థను రామచంద్రరెడ్డి ఏర్పాటు చేసినట్లు మానవత మార్కాపురం శాఖ అధ్యక్షురాలు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి అన్నారు. శనివారం మానవతా మార్కాపురం శాఖ ఆధ్వర్యంలో మానవతా వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు మానవతా ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ మానవతా మార్కాపురం శాఖ ఆధ్వర్యంలో రెడ్డి మహిళా కళాశాల నుండి నాలుగు మాడ వీధులలో శాంతి ర్యాలీ ఘనంగా జరిగింది. ఈ ర్యాలీలో రెడ్డి మహిళా కళాశాల విద్యార్థినులు, అధ్యాపకులు మరియు బాలుర ఉన్నత పాఠ శాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం మానవత అధ్యక్షురాలు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. మానవతా మార్కాపురం శాఖ డైరెక్టర్ బోర్డ్ సభ్యులు వీవీ కృష్ణారావు, అర్ కె జి.నరసింహారావు, ఊటుకూరి భాగ్యలక్ష్మి, మానవతా సభ్యులైన ఎ సుధారాణి, అర్ చంద్ర కళ, జి.సువర్ణ మొదలైన వారు పాల్గొన్నారు

మదర్ థెరిస్సా సేవలు ఆదర్శనీయం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : మానవ సేవే మాధవ సేవగా భావించి తన జీవితాన్ని సేవలకు అంకితం చేసిన మదర్ థెరిస్సా సేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరు అందిపుచ్చుకోవాలని పేదలు, దీనుల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన త్యాగమయి మదర్ థెరిస్సా సేవలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు తమకున్న దానిలో కొంత పేదలకు సాయం చేసి ఆదుకోవాలని ప్రకాశం జిల్లా మేము సైతం ఫౌండేషన్ చైర్మన్ కుప్పాల శ్రీనివాసరావు అన్నారు. భారత రత్న, నోబెల్ గ్రహీత మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకొని ప్రకాశం జిల్లా, ఒంగోలు లోని కలెక్టరేట్ సెంటర్ వద్ద నిర్వహించిన కార్యక్రములో ప్రకాశం జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మేనేజర్ టి రంగారావు ముఖ్య అతిధిగా పాల్గొని తొలుత మదర్ థెరిస్సా చిత్రపటమునకు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమములో చంద్ర మోహన్, మహేష్, బాషా, విజయ్, స్వరూప్ కుమార్, ప్రకాశం జిల్లా సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు

దర్శి సీఐ రామకోటయ్య



విశాలాంధ్ర-ముండ్లమూరు : వాహన ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు దర్శి సీఐ జే రామకోటయ్య అన్నారు. మండలంలోని పెద ఉల్లగల్లులోని పెట్రోల్ బంక్ వద్ద శనివారం నో యాక్సిడెంట్ డే సందర్భంగా వాహనదారులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహన దారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలన్నారు. ప్రతి వాహన దారుడికి లైసెన్స్‌తో పాటు, వాహనానికి పర్మిట్లు అన్ని ఉండాలన్నారు. కారు నడిపేవారు సీటు బెల్టు ధరించి ప్రయాణం చేయాలన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ ప్రయాణ సమయాలలో పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై యువి కృష్ణయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బతుకు పోరాటంలో మృత్యు ఒడికి..

- 544డి జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం
- ఇద్దరు కళాకారులు మృతి
- ఒకరికి గాయాలు

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలంలోని ముడివేముల మెట్ట సమీపంలో 544డి జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు కళాకారులు మృతి చెందగా మరో కళాకారిణి తీవ్ర గాయాలయ్యాయి. దీనితో జాతీయ రహదారిపై తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఇటువైపు డీవియన్ కాలనీ వరకు, అటువైపు గుట్లాపల్లి వరకు భారీగా వాహనాలు నిలిచి పోయాయి. పోలీసులు నిలిచిన వాహనాలను తరలించి జాతీయ రహదారిపై ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసారు. వివరాలలోకి వెళ్తే అనంతపురం నుండి విజయవాడ వెళ్తున్న ఆర్టీసి బస్, వినుకొండ నుండి త్రిపురాంతకం వైపు వెళ్తున్న బొలెరో వాహనం ఎదురు ఎదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో కర్రోలు సుందరయ్య 30 అక్కడికి అక్కడే మృతి చేశాడు. అతనితో ప్రయాణిస్తున్న మరో కళాకారుడు పొకల గంగ శ్రీనివాస్ నాయుడికి, కొలికి రమాదేవికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని 108సహాయంతో త్రిపురాంతకం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ క్రమంలో శ్రీనివాస నాయుడు 50 వైద్యశాలలో మరణించగా రమాదేవికి ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం 108 సహాయంతో వినుకొండ తరలించారు. మృతదేహాల వద్ద బంధువులు గుండెలు పగిలేలా రోదిస్తున్నారు. వీరిలో సుందరయ్య చిన్న వయసు కలవాడు. మృతుడు సుందరయ్యకు 4ఆడ పిల్లలు వీరు తమ తల్లి బంధువులతో కలసి తండ్రి మృతదేహం వద్ద రోదిస్తూ వున్నారు. నలుగురు ఆడ పిల్లలను చూసిన ప్రయాణికులు, బంధువులు ఈ పిల్లల భవిషత్ ఏమిటని నోటిపై వేలేసుకుంటున్నారు. మృతుని భార్య తమ పిల్లల పరిస్థితి ఏమిటని తన భర్త మృత దేహం వద్ద గుండెలు పగిలేలా రోదిస్తుంది. ఈ ముగ్గురు కళాకారులు వేరువేరు ప్రాంతాలు కావడం గమనార్హం. శ్రీనివాస్ నాయుడిది పలనాడు జిల్లా సిరిగిరిపాడు. కోలికి రమాదేవిది పలనాడు జిల్లా కొత్తపాలెం వద్ద గల నాగిరెడ్డిపల్లి. అలాగే సుందరయ్యది పెద్దారవీడు మండలంలోని కర్రోలు కాగా బతుకుదెరువు కోసం యర్రగొండపాలెం వచ్చి అక్కడే తన కుటుంబంతో జీవనం సాగిస్తున్నారు. ఘటనా స్థలాన్ని చేరుకున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ పాపారావు, ఎస్ ఐ సుమన్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

29న బస్సు యాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పామూరు : రాష్ట్రాన్ని రక్షించండి - దేశాన్ని కాపాడండి అనే నినాదంతో సిపిఐ రాష్ట్ర సమితి చేపట్టిన బస్సు యాత్ర ఆగస్టు 17వ తేదీన విశాఖ పట్నంలో ప్రారంభమై సెప్టెంబర్ 8వ తేదీ తిరుపతిలో ముగించడం జరుగుతుందని, ఈ బస్సు జాత ఈనెల 29వ తేదీ ఉదయం 10 గంటలకు కనిగిరిలోని అనీఫ్ స్తూపం వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి అనంతరం పామూరు బస్టాండ్‌లో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పి. ప్రభాకర్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక గుజ్జుల ఎలమందరెడ్డి భవన్‌లో బస్సు యాత్రకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, నియోజకవర్గ సహాయ కార్యదర్శి సుబ్బారావు ఏఐటీయూసీ నాయకులు వెంకటరెడ్డి, నరసింహారావు, ప్రసాదు ట్రాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు నారాయణరెడ్డి, శ్రీను నారాయణ పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న క్లాప్ మిత్రల వేతనాలు వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర-మార్కాపురం : మండలంలోని పంచాయతీలలో పారిశుధ్య పనిచేస్తున్న స్వచ్ఛభారత్ క్లాప్ మిత్రలకు పెండింగ్లో ఉన్న 18 నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి అనంతరం కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ మాట్లాడుతూ 18 నెలలుగా పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పని చేయించుకుంటూ వేతనాలు చెల్లించడం లేదని అన్నారు. కావున పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయతీలకు సంబంధం లేకుండా క్లాప్ మిత్రలకు ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లించాలని అన్నారు. 10 వేలు జీతాలు పెంచుతూ ఇచ్చిన ఉత్తర్వులను ప్రభుత్వం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 18 నెలలుగా వేతనాలు రాక పోవడంతో అప్పులు చేసి జీవనం సాగించాల్సిన దౌర్భాగ్యం ఉన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన వెంటనే వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారు కానీ హామీ అమలు జరగలేదని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని ఆయన అన్నారు. పని చేస్తున్న కార్మికులకు హెల్త్ అలవెన్స్ ఇవ్వాలని, రక్షణ సౌకర్యాలైన ఛ్లౌజులు, చెప్పులు, నూనె, బట్టలు, సబ్బులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని క్లాప్ మిత్రుల సమస్యలు పరిష్కారం చేయాలని లేనిచో పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. సిఐటియు పట్టణ కార్యదర్శి పి రూబెన్, వి గురవయ్య, చిన్నకోటయ్య, గాలేయ్య, డి. దానం తదితరులు పాల్గొన్నారు.

పీడీసీసీ బ్యాంక్ నిర్మాణానికి భూమి పూజ

- దుమ్మా కొట్టిన జడ్పీటీసీ, ఎంపీటీసీ, వెలిగండ్ల సర్పంచ్, సచివాలయ కన్వీనర్
- ఆ స్థలంలో ఏర్పాటు సరికాదని విభేదించిన నాయకులు

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని వెలిగండ్ల నందు రైతులను ప్రభుత్వాలు ఆదుకునేందుకు నూతన భవనాన్ని నిర్మించుకునేందుకు ఎంపీపీ దంపతులు రామణ మహాలక్ష్మి, తిరుపతి రెడ్డి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ క్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పెద్ద మొత్తంలో రైతులకు రుణాలను అందించేందుకు గత కొన్ని ఏళ్లుగా పిడీసీసీ బ్యాంకును నిర్వహిస్తూ రైతులకు అండదండగా నిలుస్తుందని అన్నారు. రైతులు గిట్టుబాటు ధర కల్పించేందుకు నష్టం వాటిల్లినప్పుడు వారిని ఆదుకునేందుకు ఈ పీడీసీసీ బ్యాంకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. వెలిగండ్లలో ఈ బ్యాంకుకు ఎన్నో ప్రభుత్వాలు మారుతూ వస్తున్న ఎంతోమంది సింగిల్ విండో అధ్యక్షులుగా పనిచేశారు. గతంలో సింగిల్ విండో అధ్యక్షులుగా పోల్లా సుబ్రమణ్యం కూడా పనిచేస్తున్నారు. ప్రస్తుతం శంకుస్థాపన చేసేందుకు కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ శనివారం మండలానికి విచ్చేసిన తరుణంలో పలువురు నాయకులు జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు, మండల సచివాలయ కన్వీనర్, పోల్లా సుబ్రమణ్యం, ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వర్ రెడ్డి ఆ ప్రదేశంలో ఏర్పాటు చేయడం పట్ల విభేదించి భూమి పూజ కార్యక్రమానికి రాకుండా ఏదో ఒక కారణంతో పక్క పక్కనే ఉండటం కమలారహం అందరిని కూర్చోపెట్టి మాట్లాడవలసిన ఎమ్మెల్యే అట్టిపట్టినట్టు వ్యవహరిస్తుండపట్ల పలు అనుమానాలకు దారితీస్తున్నాయి అని నాయకులు గుసగుస లాడుతున్నారు ఏకపక్ష నిర్ణయాలు పెదవి విరుస్తున్నారు. నాగూర్ యాదవ్, జార్జ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవ సహాయం, బీసీ సెల్ అధ్యక్షులు రమణయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్, మండల ప్రధాన కార్యదర్శి గంజి రవీంద్రా రెడ్డి, కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, తాతపూడి నాని పాల్గొన్నారు.

మదర్ థెరిస్సా ఆశయ సాధనకు కృషి చేయాలి

విశాలాంధ్ర-మార్కాపురం : నిరుపేదలు, అభాగ్యుల అభ్యున్నతి కోసం తుదిశ్వాస వరకు పోరాడి విశ్వ మానవాళికే ఆదర్శంగా నిలిచిన స్వర్గీయ మదర్ థెరిస్సా ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పట్టణ మానవతా సంస్థ అధ్యక్షురాలు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. మదర్ థెరిసా జయంతి వేడుకలు శనివారం స్థానిక స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలలో జరిగాయి.

నేడు కొమరోలుకు ఎంపీ మాగుంట

విశాలాంధ్ర-కొమరోలు : ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆదివారం కొమరోలులో పర్యటిస్తున్నట్లు ఎంపీ కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి తెలిపారు. గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ నేత కామూరి రమణారెడ్డి గృహ ప్రవేశ కార్యక్రమం కోమరోలులో ఆదివారం నిర్వహిస్తున్నందున ఎంపీ మాగుంట ఆ కార్యక్రమానికి హాజరు కానున్నట్లు వారు తెలిపారు.

అనారోగ్య బాధితులకు రూ.50 వేల ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పుట్టినరోజు వేడుకను శివం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చీమకుర్తి తహసిల్దార్ పిన్నిక మధుసూదనరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శనివారం స్థానిక రైల్వే స్టేషన్ వద్ద కేక్ కటింగ్ చేసి స్వీట్స్ పంచిపెట్టారు. అనారోగ్యంతో బాధ పడుతున్న 5 మంది ఒంగోలు బాలాజీ నగర్‌కు చెందిన ఎస్ శ్రీనివాసరావు, వెంకటేశ్వర కాలనీకి చెందిన ఆర్ వెంకయ్య, చీమకుర్తికి చెందిన ఈ సుబ్బారావు, ఎస్ ఆచారి, వి శివ పార్వతి, గాడిపత్రి పాలెం ఏ రామాంజనేయులు, ఒక్కొక్కరికి 10000 చొప్పున 50వేల ఆర్థిక సహాయం తహసిల్దార్ చేతుల మీదుగా అందజేశారు. మన్నం బ్రదర్స్ ఆధ్వర్యంలో అనాథలకు అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణ పరిధిలోని వివిధ ప్రాంతాలలో నివసించే అనాథలు యాచకులు రిమ్స్ ప్రభుత్వాసుపత్రిలోని రోగుల సహాయకులకు 300 మందికి సాయంత్రం పూట పౌష్టి కాహారాన్ని పంపిణీ చేశారు. ఫౌండర్ గొల్లపూడి శ్రీహరి, నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు, గాయకుడు నూక తోటి శరత్ బాబు, కోసూరి శ్రీదేవి, భైరవకోన స్వామీజీ, నాగాంజనేయులు రామకృష్ణ నాగరాజు పాల్గొన్నారు.

శిద్ధా సుధీర్ బాబును సన్మానించిన దేవకి వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-కనిగిరి : తిరుపతి తిరుమల దేవస్థానం పాలకవర్గ సభ్యుడిగా ఎన్నికైన మాజీ మంత్రి శిద్దా రాఘవరావు కుమారుడు శిద్దా సుధీర్ బాబును శనివారం వాసవి సత్ర సముదాయ అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో భక్తులకు మెరుగైన సేవలు అందించేలా కృషి చేయాలని సిద్ద సుధీర్ బాబును కోరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సిద్ద రాఘవరావు, సిద్ద సుధీర్ బాబు దేవకి వెంకటేశ్వర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

శ్రీ ఆదిత్యాది నవగ్రహ మండపానికి భూమి పూజ

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానములో శ్రీ ఆదిత్యాది నవగ్రహ మండప నిర్మాణానికి శనివారం శంకుస్థాపన కార్యక్రమం జరిగినది. ఉదయము గణపతి పూజ, సంప్రోక్షణ, నవగ్రహ వాస్తు పూజ, గణపతి హెూమము, నవగ్రహ హోమం, వాస్తు హోమం, పూర్ణాహుతి కార్యక్రమములను నిర్వహించారు. అనంతరం భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమమునకు ఉభయకర్తలుగా దేవకి బాలకృష్ణ, దేవీ ఆషిక దంపతులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు, దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, ఈర్ల గురవయ్య, ఏసీ చెంచులు, వి సి రామశాస్త్రి, మండ్ల వెంకటేశ్వర్లు, వాగిచెర్ల వెంకటేశ్వర్లు,కొప్పు కోటయ్య, సంజీవయ్య, పాల్గొన్నారు. కార్యక్రమాన్ని రావినూతల రమేష్ శర్మ, ఆలయ పూజారులు నిర్వహించారు.

ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర - ఒంగోలు : అమృత మహోత్సవ సంబరాలలో భాగంగా హర్ ఘ ర్ తిరంగా ర్యాలీ ఒంగోలు నగరంలో రాంనగర్ 7వ లైన్ నుండి బిజెపి నాయకులు కార్యకర్తలు భాష్యం స్కూల్ విద్యార్థులతో ర్యాలీ గా స్తానిక చర్చ్ సెంటర్ వరకు వచ్చి చర్చ్ సెంటర్‌లో మానవహారంగా ఏర్పడి భారత్ మాతాకీ జై నినాదాలతో. వందేమాతరం నినాదాలతో హెూరెత్తించారు. ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ మాట్లడుతూ పూర్వీకులు ఎన్నో త్యాగాల ఫలితమే ఈ రోజు దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకొనుచున్నమన్నారు.

ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలయ్యేలా చూడాలి

విశాలాంధ్ర-బేస్తవారిపేట : వ్యవసాయ శాఖ పరిధిలో అమలవుతున్న వివిధ ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలయ్యేలా పని చేయాలని గుంటూరు కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ జేడీఎం(ఇన్పుట్స్) వీడీవీకే ప్రసాద్ అన్నారు. స్థానిక ఆర్బీకే కేంద్రంలో శనివారం గిద్దలూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని వ్యవసాయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కావలసిన ఎరువులను ముందస్తుగా పొజిషన్ చేసుకొని సకాలంలో రైతులకు అందజేయాలని తెలిపారు. అనంతరం ఆర్బీకేలలో ఎరువుల నిల్వలు, అమ్మకాల గురించి వివరాలు సేకరించారు. కార్యక్రమంలో కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కార్యాలయం డీడీఎం(ఇన్పుట్స్) జి. వెంకటేశ్వరరావు, ఏఓ (ఇన్పుట్స్) సురేష్రెడ్డి, గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డి. బాలాజీ నాయక్, మండల వ్యవసాయాధికారి జక్కం మెర్సీ, ఏఈఓలు, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని మంత్రికి వినతి

విశాలాంధ్ర-మార్కాపురం : రాష్ట్రవ్యాప్తంగా నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ పరిధిలోని ఏపిసాక్స్ కింద పనిచేస్తున్నటువంటి కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని పురపాలక, పట్టణాభివృద్ధిశాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్కు శనివారం వినతిపత్రం అందచేశారు. సుమారు 25 సంవత్సరాల నుండి అండ్ ఎయిడ్స్ డిపార్ట్మెంటులో కాంట్రాక్టు ఉద్యోగులుగా చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నామని, పాదయాత్రలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింది. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. అందులో భాగంగా ఇటీవల ఒరిస్సా, మణిపూర్ రాష్ట్రాల్లో హెచ్ఐవి అండ్ ఎయిడ్స్ డిపార్ట్మెంటులో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయడం జరిగిందని ఏపిలో ఉన్న సుమారు 1200 మందిని కూడా రెగ్యులర్ చేయాలని వారు మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఆర్టీ సెంటరు డేటా మేనేజర్లు ఎన్ మురళీ, టి. శ్రీనివాసులు, కౌన్సిలర్లు ఎం. పోతురాజు, ఎం రామారావు, కె మహాలక్ష్మి, బి లక్ష్మీదేవి. ఎం వెంకటేశ్వర్లు, ఐసిటిసి కౌన్సిలర్ అరుణ, పిపిటిసి కౌన్సిలర్ రాజు, డిఎస్ఆర్ని సెంటర్లనుంచి ఎ వెంకటేశ్వర్లు పలువురు ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

డాక్టరేట్ అందుకున్న ‘విశాలాంధ్ర’ విలేఖరి శివాజీ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : యూఎస్ అనుసంధానంలో కూడి ఉన్న హెచ్ఎస్‌సి యూనివర్సిటీలో వివిధ రంగాల్లో వారి వారి ప్రతిభను వారు చేసిన సేవలను గుర్తించి కొందరికి శనివారం డాక్టరేట్ ప్రధానం చేశారు వారిలో ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా పొదిలి పట్టణానికి చెందిన ఆయుర్వేద వైద్యులు విశాలాంధ్ర విలేఖరిగా పనిచేస్తున్న దర్శి శివాజీ శనివారం సికింద్రాబాద్లో డాక్టరేట్ అవార్డును తీసుకున్నారు. ఆయుర్వేద వైద్యులు విశాలాంధ్ర విలేఖరికి డాక్టర్ రావడం పట్ల పొదిలి మరిపూడి కొనకనమిట్ల మండలాల ఆర్ఎంపీ డాక్టర్లు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు నాయకులు అధికారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శివాజీకి అభినందనలు తెలిపారు.

మదర్ థెరిస్సా జయంతి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో మదర్ థెరిస్సా జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్ కళాశాల సిబ్బందితో కలిసి మదర్ థెరిస్సా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ 1950లో మిషనరీస్ ఆఫ్ చారిటీ స్థాపించి రోగులు, నిరుపేదలకు ఉచిత ఆసుపత్రులు నిర్మించారని అన్నారు. అనాథలు, అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపడం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు. ఎదుటి మనిషిని ప్రేమించడం, సేవ చేయడం ఎంత గొప్ప విషయమో ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి మథర్ థెరిస్సా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

శిద్దా సుధీర్‌కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మాజీ మంత్రి శిద్దా రాఘవరావు తనయుడు శిద్దా సుధీర్ బాబును టీటీడీ బోర్డులో మెంబర్‌గా ప్రభుత్వం నియమించిన సందర్భంగా శనివారం హనుమంతునిపాడు మండలానికి చెందిన ఒంగోలు పట్టణ విద్యుత్ శాఖ ఏడీఈ గాయం వినయ్ కుమార్‌రెడ్డి శిద్దా సుధీర్ బాబును మర్యాదపూర్వకంగా కలసి శాలవాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రైవేటు కార్యక్రమంలో 'మన్నం'

విశాలాంధ్ర-పామూరు : గోళ్ళ చంద్రశేఖర్, స్నేహలతల దంపతుల కుమార్తె నిశ్చితార్థ వేడుకలు శనివారం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి కళ్యాణ మండపంలో వైభవంగా జరిగింది. మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మాజీ సర్పంచ్ గోళ్ళ కేశవరావు, గోళ్ళ చెన్న కృష్ణయ్య, గోళ్ళ రమేషు, గోళ్ళ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే బుర్ర

విశాలాంధ్ర-పామూరు : జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య సర్పంచ్ వరలక్ష్మి దంపతుల కుమార్తె వివాహం స్థానిక పువ్వాడి రాజయ్య ఫంక్షన్ హాల్ లో శనివారం వైభవముగా జరిగింది. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్, ఎంపీపీ గంగసాని లక్ష్మి హుస్సేన్‌రెడ్డి, వైసిపి మండల యువజన అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, వైసీపీ పట్టణ అధ్యక్షులు షేక్ చాంద్ బాషా (సెంట్రింగ్ బుజ్జి), మండల కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాజా నాయక్ రసూల్, గట్ల విజయభాస్కర్‌రెడ్డి, గొల్ల వెంకటేశ్వర్లు, మంచి కంటి మధు తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

మథర్ థెరిస్సా సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-పామూరు : సేవకు ప్రతిరూపమైన మదర్ థెరిసా సేవలు ప్రపంచం ఎప్పటికీ మరువలేదని స్వయంకృషి సేవ సంస్థ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్ అన్నారు. స్థానిక కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో శనివారం స్పెషల్ ఆఫీసర్ కటకం సజన ఆధ్వర్యంలో మదర్ తెరిసా జయంతిని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నాయబ్ రసూల్ మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. థెరిసా పేరు చెప్పగానే భారత దేశ ప్రజల హృదయాలు పరవశించి పోతాయన్నారు. ఉపాధ్యాయ వృత్తిని వదిలేసి కలకత్తా పట్టణ మురికివాడల్లోని ప్రజల పట్ల చూపిన ప్రేమాను రాగాలు ఈ ప్రపంచం ఎప్పటికీ మరవదన్నారు. ఆమె స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సేవా కార్య క్రమాలు కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు ఎస్.కె రేష్మ భాను, హెప్సిబా, జయలక్ష్మి, వి ఆదిలక్ష్మి, జి నాగమల్లి, జి మనీషా, జివి నాగవాణి పాల్గొన్నారు.

ర్యాగింగ్‌తో విద్యార్థులు జీవితం నాశనం చేసుకోవద్దు

- జడ్జి బి దేవేందర్ రెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు : విద్యార్థులు చదువుకునే దశలో ర్యాగింగ్‌లకు పాల్పడితే వారి జీవితాలు నాశనం అవుతాయని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి దేవేందర్ రెడ్డి అన్నారు స్థానిక శ్రీ సాయి చైతన్య డిగ్రీ కళాశాలలో శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ న్యాయవిజ్ఞాన సదస్సులో ర్యాగింగ్ అనే అంశం మీద ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి.దేవేంద్రర్‌రెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎలాంటి ర్యాగింగ్‌లకు పాల్పడవద్దని, ర్యాగింగ్ వలన జీవితాలు నాశనం అవుతుందని, విద్యార్థులు క్రిమినల్ కేసుల్లో ఉంటే ఉద్యోగాలు రావని, మహిళా విద్యార్థుల పట్ల మంచి ప్రవర్తన కలిగి ఉండాలన్నారు.

రైతుల కడుపుకొట్టి దోచేస్తున్నారు...

- చేపల పెంపకానికే చెరువులా?
- ఏమాత్రం పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు

విశాలాంధ్ర-శింగరాయకొండ : మండలంలో ఇరిగేషన్ అధికారులు ఎందుకు ఉన్నారంటే కేవలం వ్యాపారులకు లాభం చేసేందుకే అన్నట్లు ఉంది వ్యవహారం. ఇరిగేషన్ చెరువులు రైతులకు, పాల ఉత్పత్తిదారులకు ఉపయోగ పడాల్సింది పోయి కేవలం చేపలు పెంచుకోవడానికి, వారి అమ్మకాలకు మాత్రమే వినియోగ పడుతున్నాయి. పొలాల మధ్యలో ఉండే ఈచెరువుల్లో చేపల పెంపకాలను రైతుల పొలాలకు, వారి వినియోగాలకు ఇబ్బంది లేకుండా జరగాలన్న నిబంధనలు స్పష్టంగా ఉన్నా, వీటిని ఏమాత్రం పట్టించుకోకుండా కేవలం తమ సొంత లాభాల కోసం రైతుల కడుపు కొడుతున్నారు. ఇదేమి అన్యాయమని పదేపదే ఇరిగేషన్ అధికారులకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా రైతాంగం గోల పట్టించుకునే నాథుడే లేడు. వాస్తవానికి ఇరిగేషన్ అధికారులు ఎక్కడ ఉన్నారో... అసలు పనిచేస్తారో లేదో తెలియని అయోమయం ఈపాత శింగరాయకొండ రైతులది. పాతశింగరాయకొండ పంచాయతీలో మేళం చెరువు ఉంది. ఈ చెరువులో నీరు పుష్కలంగా ఉంది. పశువుల తాగునీటికి ఈ చెరువును రైతాంగం వినియోగిస్తారు. గ్రాసం పెంపుకు ఈనీరు ఉపయోగపడుతుంది. కానీ ఇపుడు ఆచెరువు ఖాళీ అయ్యే పరిస్థితి ఉంది. కేవలం ఆచెరువులో పెరుగుతున్న చేపలను పట్టుకోవడానికి వీలుగా చెరువులో నీటిని మళ్ళిస్తున్నారు. ఈ అన్యాయం ఏమిటని పదేపదే ఇరిగేషన్ అధికారులకు రైతాంగం ఫోన్‌లు చేసినా పట్టించుకునే నాథుడే లేడు. చెరువు నుండి విడుదల చేస్తున్న నీరు పొలాల మీద పడుతున్న కారణంగా రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారు. మరోవైపు వర్షాలు లేని కరువుకాలంలో చెరువులో ఉన్న నీటిని తోడేస్తే పశువులు ఎలా బతకాలన్నది పెద్ద ప్రశ్న. అయితే చేపలు పెంచుకున్న కాంట్రాక్టర్‌కు ఇవేవీ పట్టడం లేదు. కేవలం నీటిని మరలిస్తున్నారు. దీనికి సమాధానం చెప్పేందుకు, నిలువరించేందుకు ఏ ఇరిగేషన్ అధికారీ అందుబాటులో లేదు. దీనితో ఈపంచాయతీ పోలీస్‌స్టేషన్‌కు చేరే అవకాశం కూడా కనిపిస్తోంది.

ఘనంగా జడ్పీ చైర్మన్ వెంకాయమ్మ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ప్రకాశం జిల్లా జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ జన్మదిన వేడుకలు ఒంగోలు పట్టణంలోనే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమంతునిపాడు మండల జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ మర్యాదపూర్వకంగా బూచేపల్లి వెంకాయమ్మను కలసి శాలవాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తదితర వైసీపీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ప్రకాశం జిల్లా జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ జన్మదిన వేడుకలు ఒంగోలు పట్టణంలోనే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమంతునిపాడు మండల ఎంపీపీ గాయం సావిత్రి మరియు వారి దంపతులు ఒంగోలు పట్టణ విద్యుత్ శాఖ ఏడిఈ గాయం వినయ్ కుమార్ రెడ్డిలు మర్యాద పూర్వకంగా బూచేపల్లి వెంకాయమ్మను కలసి శాలవాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

నేడు కామూరి వారి రాజన్న నిత్య భోజనశాల ప్రారంభం

సిద్ధమైన హెలిప్యాడ్

రేపు కొమరోలుకు రానున్న హెలికాప్టర్



విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు పట్టణంలో నూతనంగా నిర్మించిన కామూరి వారి రాజన్న నిత్య భోజనశాల భవనాన్ని ప్రారంభించడానికి జిల్లాస్థాయి ప్రజాప్రతినిధులు వైఎస్ఆర్సిపి నాయకులు ఆదివారం విచ్చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులురెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు రానున్నారు. కామూరి వారి రాజన్న నిత్య భోజనశాల భవనాన్ని ప్రారంభించడానికి వస్తున్న అతిరథ మహారథులను స్వాగతిస్తూ గిద్దలూరు నియోజకవర్గ వైసిపి నాయకులు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కామూరి రమణారెడ్డి హెలికాప్టర్ ద్వారా పూలవర్షం కురిపించనున్నారు. హెలికాప్టర్ ల్యాండ్ కావటానికి కూడా సిద్ధం చేశారు. ఎడమకల్లు క్రాస్ రోడ్డు వద్ద ఓ పొలంలో హెలిప్యాడ్‌ను సిద్ధం చేశారు.

కనిగిరిలో రెచ్చిపోతున్న భూ ఆక్రమణదారులు

- పేదల ఇంటి స్థలాన్ని ఆక్రమించి యథేచ్ఛగా అక్రమ కట్టడాలు
- ప్రజా సంఘాలతో కలిసి లబ్ధిదారుల ఆందోళన

విశాలాంధ్ర-కనిగిరి : అధికారమే వారి పెట్టుబడి... అధికార పార్టీ ముసుగులో నాయకులు పేదల ఇండ్ల స్థలాలను ఆక్రమించుకొని యథేచ్ఛగా అక్రమ కట్టడాలు నిర్మిస్తూ బరితెగిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ భూమి అని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ మాకేమి అవుతుంది.. మేము అధికార పార్టీ నాయకులము అన్న ధీమాతో నిర్మాణాలు చేపడుతున్నారు. తాజాగా శనివారం ఇంటి స్థలాల లబ్ధిదారులు ప్రజాసంఘాలు కలిసి ఆందోళన చేయడంతో అధికారులు చర్యలు తీసుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. కనిగిరి మునిసిపాలిటీ పరిధిలో అర్బన్ కాలనీలో కోట్ల విలువైన స్థలాన్ని అధికార వైసీపీ నాయకులు ఆక్రమించుకోవడమే కాకుండా రాత్రికి రాత్రే నిర్మాణాలు సైతం చేపట్టారు. ఇంటి స్థలం పట్టాదారులు నిర్మాణాలను అడ్డుకుంటే వారిపై దాడులకు పాల్పడుతున్నారని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్బన్ కాలనీలో సర్వే నెంబర్ 42/2, 42/3, 42/4లో ప్రస్తుత టీడీపీ ఇన్చార్జ్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చారు. అయితే లబ్ధిదారులకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఇంటి నిర్మాణం నేటికీ చేపట్టకపోవడంతో ఆ ఖాళీ స్థలాలు అక్రమార్కులకు కాసుల కురిపిస్తున్నాయి. అంతేకాకుండా ఆయా ఇళ్ల స్థలాల మధ్య ప్రజా అవసరాల దృష్ట్యా కొంత స్థలము ఖాళీగా ఉంచారు. ఇది ఆసరాగా తీసుకున్న ప్రస్తుత వైసీపీ నాయకులు ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని, పేదలకు ఇచ్చిన ప్లాట్లును ఆక్రమించుకున్నారు. అడ్డుకున్న పట్టాదారులపై దాడికి దిగి భయాందోళనకు గురి చేశారు. గతంలో ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులకు దృష్టికి తీసుకెళ్లగా అర్బన్ కాలనీలో మొత్తం 88 ప్లాట్లు ప్రభుత్వ భూమి అని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని రెవిన్యూ అధికారులు హెచ్చరించారు. ఆక్రమణదారులు కొన్ని రోజులు మిన్నకుండిపోయి ఇటీవల తిరిగి రాత్రికి రాత్రి బోర్లు వేసి నిర్మాణాలు చేపట్టారు. విషయం తెలుసుకున్న బాధితులు శనివారం ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఆందోళన చేపట్టారు. పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను అధికారులు ఇప్పించాలని ఆక్రమదారులపై కఠిన చర్యలు తీసుకోని పేదలకు రక్షణ కల్పించాలని బాధితులు వేడుకుంటున్నారు.

కృష్ణారెడ్డి మృతికి సంతాపం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : పొదిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజీ సర్పంచి పాతకోట వెంకట కృష్ణారెడ్డి భౌతి కాయం వద్ద శనివారం మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి మాజీ ఎమ్మెల్యేలు ఉడుముల శ్రీనివాసులురెడ్డి జంకె వెంకట్రెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి వెన్న హనుమాన్ రెడ్డి ఎంపీపీ మురళీకృష్ణ జడ్పిటిసి ఏడుకొండలు వైకాపా మండల కన్వీనర్ శంకర్‌రెడ్డి మండల పరిషత్ ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి వెలిగండ్ల సర్పంచ్ పాతకోట వెంకటరెడ్డి పొదిలి కొనకనమిట్ల మండలాల నాయకులు కార్యకర్తలులు కృష్ణారెడ్డి భౌతిక్కాయపై పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో పలువురు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు వైకాపా నాయకులు కార్యకర్తలు కృష్ణారెడ్డికి అంత్యక్రియల్లో పాల్గొని కడసారి వీడ్కోలు పలికారు. అనంతరం వెలిగండ్ల గ్రామంలో కృష్ణారెడ్డి అంత్యక్రియలు నిర్వహించారు.

డీఎల్పీఓ విచారణ

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఉప్పుగుండూరు గ్రామపంచాయతీ నిధులు అక్రమాల వ్యవహారం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో శనివారం డీఎల్పిఓ పద్మావతి విచారణ చేపట్టారు. ఉత్తమ పంచాయతీగా పేరొందిన ఉప్పుగుండూరు గ్రామపంచాయతీలో జూనియర్ అసిస్టెంట్ శ్రీరామ్ మూర్తి ఇన్చార్జి కార్యదర్శిగా పనిచేసిన సమయంలో పంచాయతీ నిధుల వ్యవహారంలో అక్రమాలు జరిగినట్లు అందులో పంచాయతీ కంప్యూటర్ అసిస్టెంట్ వెంకట్రావు పాత్ర కూడా ఉన్నట్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లాయి. దాంతో డి ఎల్ పి ఓ పద్మావతి గత 5 రోజుల క్రితం ఒక దఫా విచారణ చేపట్టగా రెండో దఫా ఉప్పుగుండూరు పంచాయతీ కార్యాలయంలో విచారణను నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దేవరకొండ జయమ్మ జూనియర్ అసిస్టెంట్ శ్రీరామ్ మూర్తి పంచాయతీ అధికారుల సమక్షంలో విచారణ చేపట్టారు. గ్రామ పంచాయతీకి మంజూరైన నిధులు ఇంటి, కొళాయి పన్ను వసూళ్లు, వాటర్ ప్లాంట్ ద్వారా వచ్చిన ఆదాయంతో పాటు ఉప్పుగుండూరు గ్రామపంచాయతీకి ప్రభుత్వం ద్వారా వచ్చిన ఆదాయం జమా ఖర్చులు వివరాలు రికార్డులను పరిశీలించారు విచారణ మరో రెండు మూడు రోజులు పాటు జరగనున్నట్లు డిఎల్పిఓ పద్మావతి తెలిపారు. ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉండా ఉప్పుగుండూరు గ్రామ పంచాయతీలో అధికారులు అవినీతికి పాల్పడడంపై ఆవేదన వ్యక్తం చేస్తూ 14వ వార్డు మెంబర్ కనగాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలువురు గ్రామస్తులు అవినీతికి పాల్పడిన అధికారులను సస్పెండ్ చేసి నిధులు రికవరీ చేయాలని కోరుతూ డిఎల్పిఓ పద్మావతికి వినతి పత్రం అందజేశారు.

సామాజిక సేవను గుర్తించి మదర్ థెరిస్సా గోల్డ్ మెడల్ అవార్డు

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం డివిజన్ ప్రాంతంలో చేసిన పలు సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించిన న్యూ లైఫ్ థీయోలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ వారు స్థానిక మార్కాపురం వాసి వంగేపురం యోబు దానముకు 2023 మదర్ తెరిసా గోల్డ్ మెడల్ అవార్డును శనివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును అందజేయడం జరిగింది. ఇమ్మానియేల్ సేవా సంస్థ తరఫున డ్రాప్ అవుట్స్ విద్యార్థులకు మరియు పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తూ వారికి కావలసిన పాఠశాల ఫీజులు, నోట్ పుస్తకాలు, బట్టలు, ఉచిత భోజన సదుపాయమును కల్పిస్తుంది.

శిద్ధా సుధీర్ బాబును సన్మానించిన దేవకి వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-కనిగిరి : తిరుపతి తిరుమల దేవస్థానం పాలకవర్గ సభ్యుడిగా ఎన్నికైన మాజీ మంత్రి శిద్దా రాఘవరావు కుమారుడు శిద్దా సుధీర్ బాబును శనివారం వాసవి సత్ర సముదాయ అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో భక్తులకు మెరుగైన సేవలు అందించేలా కృషి చేయాలని సిద్ధ సుధీర్ బాబును కోరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సిద్ధ రాఘవరావు, సిద్ధ సుధీర్ బాబు దేవకి వెంకటేశ్వర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

బత్తాయి, నిమ్మ, మామిడితోటల పెంపకంలో జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : బత్తాయి,నిమ్మ,మామిడి పంటల పెంపకంలో జాగ్రత్తలు పాటించాలని ఎర్రగొండ పాలెం ఉద్యానవన శాఖాధికారి ఆదిరెడ్డి అన్నారు. మండలకేంద్రమైన పుల్లల చేరువులోని నిమ్మ, బత్తాయి, మామిడి తోటలను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా హెచ్ఓ ఆదిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న బెట్ట పరిస్థితుల్లో వేరు కుళ్లు తెగులు ఆశించి చెట్లు ఎండిపోవడం జరుగుతుందని, దీని నివారణకు ట్రైకోడెర్మా అభివృద్ధి చేసిన పశువుల ఎరువును చెట్ల పాదుల్లో కలుపుకోవాలని సూచించారు. ఒక క్వింటా పశువుల ఎరువుకు, ఒక కేజీ ట్రైకోడెర్మాను కలిపి నీడ ఉన్న ప్రదేశంలో వారం నుంచి పధిరోజులపాటు నీళ్లు చల్లుతూ పెంచుకోవాలని, అలా పెంచిన ఎరువును చెట్ల పాదుల్లో వేసుకోవాలని ఆయన తెలిపారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-వెలిగండ్ల : సర్వసభ్య సమావేశం సాదాసీదాగా నిర్వహించారు శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ రామణ మహాలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు సమావేశం 12 గంటల తర్వాత ప్రారంభమైనప్పటికీ అరగంటలోనే ముగించేశారు సమస్యలపై చర్చించేందుకు ఎంపీటీసీలు అధికారులు సమావేశానికి సరిగా రాకపోవడంతో సమస్యలను చర్చించేందుకు సభ్యులు లేకపోవడంతో అర్ధాంతరంగా ముగించారు ఇకపోతే కనిగిరి శాసన సభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ నూతనంగా పీడీసీసీ బ్యాంకు ఏర్పాటు చేసేందుకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పక్కనే నిర్వహిస్తున్న సర్వసభ్య సమావేశానికి రాకుండానే వెళ్లిపోవడం పట్ల పలువురు నాయకులు అసంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తాతపూడి మేరీ పుష్ప, ఎంపీటీసీ గిద్దా తిరుపతమ్మ, జాల్లపాలెం సర్పంచ్ శ్యామల కృష్ణారెడ్డి, పందువ సర్పంచ్ మల్లెల మహేష్, రాళ్లపల్లి సర్పంచ్ గోన సుదర్శన్, మాజీ జెడ్పిటిసి రామన్న తిరుపతిరెడ్డి, నాగూర్ యాదవ్, జార్జ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవ సహాయం, సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మానవ సేవే మాధవ సేవ

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : మదర్ థెరిస్సా పుట్టిన రోజు సందర్భంగా శనివారం యాపిల్ స్కూల్ విద్యార్థులు వారి హెచ్ఎమ్ బాపూజీ అధ్వర్యంలో మదర్ సేవా నినాదాలు చేస్తూ రాలీగా బయలుదేరి ప్రభుత్వ వైద్యశాలలో 100మంది రోగులకు పండ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎంఇఓ ఆంజనేయులు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలుకు, పితామహురాలైన థెరీసా పుట్టిన రోజు సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలను చేపట్టి విద్యార్థులకు చిన్న వయస్సులోనే సేవా గుణం అలవాటు చేయడం మంచి సంప్రదాయం అని యాపిల్ స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ వయస్సులో విద్యార్థులు రోగులు పడే బాధలు చూసి ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండే అవకాశం కల్పించిన యాపిల్ స్కూలు వారిని ఆయన అభినందించారు. ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శేకర్, జయచెంద్ర రెడ్డి, చైతన్య సుధ, ప్రిన్సిపాల్ బాపూజీ, ఉపాధ్యాయులు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పొంగిన అభిమానం

- శ్రీవారి సేవకు ఎన్నికైన శిద్దా సుధీర్ కుమార్
- రాజకీయ వ్యాపార ప్రముఖులతో పాటు శుభాకాంక్షలు తెలిపిన శిద్దా అభిమానులు
- జన సంద్రంలా శిద్దా నివాసం

విశాలాంధ్ర-ఒంగోలు : యువ పారిశ్రామిక వేత్త మాజీమంత్రి శిద్దా రాఘవరావు తనయులు శిద్దా సుధీర్ కుమార్ ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. శనివారం ఉదయం నుండే తమ అభిమాన నాయకుడు శిద్దా సుధీర్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపేందుకు జిల్లా నలుమూలల నుండి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భంగా గుమ్మా హనుమంతరావు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను శిద్దా సుధీర్ కుమార్ దంపతులు తల్లిదండ్రులు శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మీ పద్మావతి దంపతులు, సోదరి మన్యం సునీతతో కలసి కట్ చేశారు. అనంతరం గుమ్మా హనుమంతరావు ఏర్పాటు చేసిన గజమాలలను శిద్దా సుధీర్ కుమార్ దంపతులు, శిద్దా రాఘవరావు దంపతులు స్వీకరించారు.

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు

- మాజీమంత్రి శిద్దా రాఘవరావు

టీటీడీ బోర్డ్ సభ్యుడిగా తన కుమారుడు శిద్దా సుధీర్ కుమార్ నియామకం పట్ల మాజీమంత్రి, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శిద్దా రాఘవరావు ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఒంగోలులోని వారి నివాసంలో కుమారుడు శిద్దా సుధీర్ కుమార్‌తో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి తన పాలనలో అనేక విప్లవాత్మక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజల అభిమానం పొందారని అన్నారు. పేద బడుగు, బలహీన, మధ్యతరగతి వర్గాలకు ఆర్థిక చేయుతను అందించి వారి జీవితాలలో వెలుగులు నింపిన జన నేత వై ఎస్ జగన్మోహన్‌రెడ్డి అని శిద్దా తెలిపారు. ప్రసిద్ధి గాంచిన పుణ్య క్షేత్రం సాక్ష్యాత్తూ కలియుగ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సేవకు మా కుమారుడు శిద్దా సుధీర్ కుమార్ ను నియమించిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన్ రెడ్డి గారికి జీవితాంతం ఋణపడి ఉంటామని సాక్ష్యాత్తూ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కానుకగా భావించి తమ కుమారుడు శ్రీవారి దర్శనం కోసం వచ్చే సామాన్య భక్తులకు తమ సేవలు అందిస్తామని తెలిపారు. ప్రజాదరణ కలిగిన నాయకుడు జగన్మోహన్‌రెడ్డిని ఆయన మళ్ళీ ముఖ్యమంత్రి అయితే మన రాష్ట్రం ఇంకా మరింత అభివృద్ధి చెందుతుందని శిద్దా తెలిపారు. తమ కుమారుడు శిద్దా సుధీర్ కుమార్ కు ఈ పదవి రావడానికి సహకరించిన వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులకు తమ ధన్యవాదాలు తెలువుతున్నట్లు శిద్దా తెలిపారు.

నమ్మకాన్ని వమ్ము చేయను

- శిద్దా సుధీర్ కుమార్

టీటీడీ బోర్డ్ సభ్యులుగా తనను నియమించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుటున్నట్లు శిద్దా సుధీర్ కుమార్ తెలిపారు. తండ్రి శిద్దా రాఘవరావుతో కలసి మీడియా సమావేశంలో శిద్దా సుధీర్ కుమార్ మాట్లాడుతూ తమ కుటుంబంపై నమ్మకంతో తనకి టీటీడీ బోర్డ్ సభ్యులుగా నియమించడానికి సహకరించిన తన తండ్రి శిద్దా రాఘవరావుకి, బాలినేని శ్రీనివాసరెడ్డికి, రాష్ట్ర స్థాయి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ,ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలువుతున్నట్లు శిద్దా సుధీర్ కుమార్ తెలిపారు. తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా శ్రీ వారి సేవకు అంకితభావంతో పనిచేస్తూ సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తానని సుధీర్ కుమార్ తెలిపారు.

శిద్దా సుధీర్ కుమార్‌కు శుభాకాంక్షలు

యువ నాయకులు బాలినేని ప్రణీత్

టీటీడీ బోర్డ్ సభ్యులుగా ఎన్నికైన శిద్దా సుధీర్ కుమార్ నివాసానికి విచ్చేసిన బాలినేని ప్రణీత్ శిద్దా సుధీర్ కుమార్‌కు పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. చీమకుర్తి గోల్డెన్ గ్రానైట్ మేనేజర్ ఏ గిరిబాబు శిద్దా సుధీర్ కుమార్, శిద్దా రాఘవరావుకి చందన మాలతో సత్కరించారు. శిద్దా సుధీర్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో జ్యోతి గ్రానైట్ సి.ఓ.ఓ ఎమ్.శివ రామ్, తాత ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు.